## క్లుప్తంగా

### టీజీఆర్‌జేసీ ఎంట్రెన్స్‌లో వైష్ణవికి 3వ ర్యాంకు



**భువనగిరి :** పట్టణంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యా నికేతన్ హైస్కూల్‌చెందిన టీజీఆర్‌జేసీ ఎంట్రెన్స్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. తోటకూరి వైష్ణవి రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు, శ్రీ విద్యకు 89వ ర్యాంకు, అర్పిత్ యాదవ్ 129వ ర్యాంకు సాధించారు. గురువారం పాఠశాల ప్రిన్సిపల్ యాదయ్య ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

### రైతులు ఆందోళన చెందొద్దు

**వలిగొండ :** రైతులు ఆందోళన చెందొద్దని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని సంగెం, గోకారం, గోల్నేపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన తహసీల్దార్ దశరథ కలిసి పరిశీలించారు. రైస్ మిల్లు యజమానులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాలకు లారీలు సమకూర్చి సుమారుగా 6930 బస్తాల ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయించారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



నియామకపత్రాలు అందజేస్తున్న బీజేపీ నాయకులు

**చౌటుప్పల్ :** స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, చినుకని మల్లేష్, ఉబ్బు భిక్షపతి, కట్ట కృష్ణ, కడారి అయిలయ్య, వంశీ, నాతి మల్లేష్, ఊదరి దివ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, శేఖర్, అశోక్‌రెడ్డి, నాగరాణి పాల్గొన్నారు.

### దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టొద్దు

**రామన్నపేట :** దేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టొద్దని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ కోరారు. గురువారం సిరిపురంలో జరిగిన పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. భారత్‌ను మత ప్రేరేపిత రాజ్యంగా మార్చే కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ నాయకులు మేక అశోక్ రెడ్డి, బల్గూరి అంజయ్య, అంబటి మల్లారెడ్డి, బడుగు రమేష్, కందుల మల్లారెడ్డి, కూనూరు వెంకటేశం, అంబటి సురేందర్‌రెడ్డి, రాపోలు ప్రభాకర్, భాస్కర్, నర్సింహ, సత్తయ్య, సైదులు, సిల్వేరు రాజు పాల్గొన్నారు.

### మొక్కలను సంరక్షించాలి

**ఆలేరురూరల్ :** నర్సరీలో పెరుగుతున్న మొక్కలకు క్రమం తప్పకుండా నీరందించి సంరక్షించాలని జిల్లా పంచాయతీశాఖ అధికారి సునంద అన్నారు. గురువారం ఆలేరు మండలం కొలనుపాకలో నర్సరీని, సిగ్రిగేషన్ షెడ్లను, పరిశీలించారు. సామాజిక మురుగు దొడ్లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వెస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ నిర్మాణానికి సోమేశ్వరాలయం వెనకాల స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్, ఎంపీఓ అనురాధ, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత

**యాదగిరిగుట్ట:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు సదా ప్రవీణ్ కుటుంబానికి డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి గురువారం రూ.1లక్ష 5వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, పాపట్ల నరహరి, నాయకులు ఆరె శ్రీధర్‌గౌడ్, శ్రీశైలం యాదవ్, సతీష్ యాదవ్, ఆవుల సాయి యాదవ్, నర్సింహారెడ్డి ఉన్నారు.

**భువనగిరి:** పట్టణ కేంద్రానికి చెందిన కొంగల రాజుకుమార్తె మహేశ్వరీ ఎంఎస్సీ చదువు పూర్తి చేసేందుకు రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ వ్యవస్థాపక అధ్యక్షుడు సద్ది వెంకట్‌రెడ్డి గురువారం రూ. 25వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు హనీఫ్,నిర్వాహకులు డాక్టర్ సుమంత్, ఉపేందర్‌రావు, దిడ్డి బాలాజీ పాల్గొన్నారు.

### ఎనిమిది కాళ్లతో వింత గొర్రెపిల్ల జననం

**వలిగొండ :** మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామంలో గురువారం వింత గొర్రెపిల్ల జన్మించింది. మండలంలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన వనగంటి స్వామి కి చెందిన గొర్రె గురువారం ఉదయం ఎనిమిది కాళ్లతో ఉన్న వింత గొర్రెపిల్లకు జన్మనిచ్చింది. పుట్టిన వెంటనే ఆ గొర్రెపిల్ల మృతిచెందింది. కాగా తల్లి గొర్రె ఆరోగ్యంగానే ఉంది. అయితే ఎనిమికాళ్లతో జన్మించిన గొర్రెపిల్లను చూసేందుకు ప్రజలు పెద్దసంఖ్యలో వచ్చారు.

# బిల్లులు రావు.. పనులు సాగవు

- అసంపూర్తిగా రుద్రవెల్లి – జూలూరు హైలెవల్ బ్రిడ్జి
- పనులు ప్రారంభించి ఎనిమిదేళ్లయినా పిల్లర్లకే పరిమితం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**బీబీనగర్ :** బీబీనగర్ – భూదానపోచంపల్లి మార్గంలో రుద్రవెల్లి– జూలూరు గ్రామాల మధ్యన మూసీపై నిర్మించ తలపెట్టిన బ్రిడ్జి పనులు మూడడుగులు ముందుకు ఆరడుగులు వెనక్కు అన్నట్లుగా సాగుతున్నాయి. 2014 నవంబర్‌లో బీబీనగర్ – పోచంపల్లి రోడ్డు విస్తరణకు రూ. 22కోట్లు, బ్రిడ్జి నిర్మాణానికి రూ.4కోట్ల నిధులు మంజూరయ్యాయి. 2016 మార్చి 6న అప్పటి మంత్రి జగదీశ్‌రెడ్డి బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. కాగా భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం రైతుల డిమాండ్ మేరకు ఒప్పుకోకపోవడంతో నిర్మాణ పనులను రైతులు అడ్డుకున్నారు. దీంతో కొన్నేళ్లపాటు పనులు నిలిచిపోయాయి. అనంతరం రైతులకు కొంత పరిహారం చెల్లించి పనులు ప్రారంభించారు. నిధుల కొరత కారణంగా ఎనిమిదేళ్ల క్రితం పిల్లర్ల దశలోనే బ్రిడ్జి పనులు నిలిచిపోయాయి.



పిల్లర్ల దశలో నిలిచిన హైలెవల్ బ్రిడ్జి

**ఎమ్మెల్యే చొరవతో..**

అసంపూర్తిగా నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనుల ప్రారంభానికి ప్రస్తుత ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వం నుంచి రూ. 10.80 కోట్ల నిధులు మంజూరు చేయించారు. దీంతో గతేడాది బ్రిడ్జి పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. పనులు మొదలైన నెల రోజుల్లోనే స్లాబ్ హెర్త్‌కు సెంట్రింగ్ పనులు పూర్తి చేశారు. చేసిన పనులకు సుమారు రూ. 38లక్షల పైగా బిల్లులు రావాల్సి ఉంది. బిల్లులు రాకపోవడంతో ఆరు నెలల క్రితం సదరు కాం ట్రాక్టర్ పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు బ్రిడ్జి పనులు సాగడం లేదు. దీంతో స్థానికులకు మూసీ కష్టా లు ఇప్పట్లో తొలిగే పరిస్థితి కనిపించడం లేదు.

**తప్పని ఇబ్బందులు**

రుద్రవెల్లి– జూలూరు గ్రామాల మధ్యన మూసీపై ఉన్న లోలెవల్ బ్రిడ్జి కారణంగా ప్రతి ఏడాది వర్షాకాలంలో బ్రిడ్జి పై నుంచి మూసీ ఉధృతంగా ప్రవహించడంతో రెండు మూడు రోజుల పాటు రాకపోకలు నిలియిపోయి ప్రజ లు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఈ బ్రిడ్జి నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

**నోటీసులు జారీ చేస్తాం**

రుద్రవెల్లి– జూలురు గ్రామాల మధ్యన మూసీ నదిపై నిర్మిస్తున్న హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు సంబంధించి కాంట్రాక్టర్‌కు రూ. 38లక్షలు ప్రభుత్వం నుంచి రావాల్సి వుంది. బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ ఆరు నెలలుగా పనులు నిలిపివేశారు. బ్రిడ్జి పనులు కొనసాగించాలని చెప్పాం. త్వరలో పనులు మొదలు పెట్టకపోతే నోటీసులు జారీ చేస్తాం.

–లింగయ్య, ఆర్అండ్‌బీ ఏఈ

## సేంద్రియ ఎరువులతో రైతులకు మేలు

**భూదాన్‌పోచంపల్లి :** సేంద్రియ ఎరువులతో రైతులకు మేలు జరుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ రాంగోపాల్‌వర్మ అన్నారు. గురువారం మండలంలోని దోతిగూడెం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా బిందుసేద్యం, ప్రత్యామ్నాయ పంటలు, పంట మార్పిడి విధానం, ఆధునిక యాంత్రీకరణ పథకం, రసాయన ఎరువుల నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, శాస్త్రీయ సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రవన్‌కుమార్, కీర్తన, మండల వ్యవసాయాధికారిణి శైలజ, వ్యవసాయ విస్తరణాధికారి నరేశ్, రైతులు మందాడి మహేందర్‌రెడ్డి, పగిళ్ల లింగారెడ్డి, బాలెం మల్లయ్య, ముద్దం శ్రీశైలం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ రాంగోపాల్‌వర్మ

### కొనసాగుతున్న ఎస్ఎఫ్ఐ శిక్షణ తరగతులు

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా శిక్షణ తరగతులను గురువారం కొనసాగాయి. శిక్షణ తరగతులకు ఎస్ఎఫ్ఐ మాజీ కార్యదర్శి కె.భాస్కర్ హాజరై మాట్లాడారు. అందరికీ సమాన విద్య, చదువుకున్న ప్రతిఒక్కరికీ ఉపాధి కలిగేలా ఎస్ఎఫ్ఐ పోరాటాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చింతల శివ, లావుడియా రాజు, నాగరాజు, శ్రీనివాస్, ఉదయ్, నరేందర్, గాయత్రి పాల్గొన్నారు.

### వేతనాలు చెల్లించాలని వినతి

**భువనగిరిటౌన్ :** మున్సిపల్ కార్మికులకు సంబంధించిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు మాయ కృష్ణ, ఊదరి రామచందర్, ఆడెపు వెంకటేష్, సల్ల రాజయ్య, స్వామి, శ్రీకాంత్, శర్మ, కొండమడుగు యాదమ్మ, శాంతమ్మ, లక్ష్మీ, కిష్టమ్మ, శ్యామల, సునీత ఉన్నారు.

## విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషిచేయాలి

**తుర్కపల్లి :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ కె. సత్యనారాయణ అన్నారు. ముల్కలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ శిబిరంలో గురువారం ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ వనం వెంకటేశ్వర్లు, ఎంఈఓ మాలతి, మండల రిసోర్స్ పర్సన్‌లు అశోక్,సైదులు, సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఆధునిక బోధనా పద్ధతులను ఆచరించాలి**

**రామన్నపేట :** ఆధునిక బోధనా పద్ధతులను ఆచరించి విద్యార్థుల వికాసానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ గవ్వా జ్యోతి అన్నారు. తెలిపారు. గరువారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు ఉయ్యాల భిక్షమయ్య, ఎస్ఏ రహీం, పాల్వంచ హరికిషన్, సిలువేరు అనిల్‌కుమార్, బి.రాములు, కోటేశ్వర్, వి.కృష్ణ, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి**

**గుండాల :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ మన్నె అగ్గిరాములు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొనసాగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు డి.లింగయ్య, బసవలింగం, ఆర్పీలు నరేష్, కుమార్, మత్స్యగిరి, నరేష్, ముత్తయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రాజాపేట : మాట్లాడుతున్న ఎంఈఓ రమేష్

**విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలి**

**రాజాపేట :** ఉపాధ్యాయులు నిరంతరం నైపుణ్యాలను మెరుగుపర్చుకుని విద్యార్థులకు మరింత మెరుగైన బోధన అందించాలని ఎంఈఓ చందా రమేష్ అన్నారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని గురువారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ నమిల భారత్ కుమార్, కరుణాకర్, భాస్కర్ మహేందర్, సరిత, నరేష్. రాజరాజేశ్వరి, ప్రధానోపాధ్యాయులు రాంనర్సయ్య, వంశీధర్, స్వరూప, అమృత, సత్తిరెడ్డి, నర్సింహులు ఉదయ్ కుమార్, ఉమా, కనకయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్ష పదవులకు దరఖాస్తుల స్వీకరణ

**మోత్కూరు :** కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల పార్టీ పదవులకు గురువారం మున్సిపల్ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో కాంగ్రెస్ నాయకుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పట్టణ అధ్యక్ష పదవికి 11 దరఖాస్తులు, మండల అధ్యక్ష పదవికి 7 దరఖాస్తులు వచ్చాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, జిల్లా అబ్జర్వర్లు పులి అనిల్‌కుమార్, ధన్వంతరి, జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, జిల్లా నాయకులు జి.లక్ష్మీనర్సింహ రెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, బీసు శ్రీకాంత్, పర్రెపాటి యుగేంధర్, ఆకుల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.డీసమీర్, నాయకులు బుషిపాక రమేష్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, పట్టణ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, కుర్మిళ్ల ప్రమీల, చింత సోమనర్సమ్మ, పల్లెర్ల వెంకన్న, అవిశెట్టి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగూడూరులో..**

**అడ్డగూడూరు :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ పరిశీలకులు పులి అనిల్ కుమార్ సమక్షంలో దరఖాస్తులు స్వీకరించారు. అధ్యక్ష పదవికి ప్రస్తుత మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, వల్లంబట్ల రవీందర్, రాచకొండ రమేష్, బోడ యాదగిరి, కడారి రమేష్, కె. విష్ణువర్ధర్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరజన్‌రెడ్డి, మార్కుట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, బాలెంల విద్యాసాగర్, జోసఫ్, మందుల సోమన్న పాల్గొన్నారు.



మోత్కూరు : దరఖాస్తులు స్వీకరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

**భువనగిరి :** పట్టణంలోని స్వర్ణగిరి క్షేత్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ విగ్రహానికి మహా క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

**శ్రీరామ భక్త భజన మండలిలో..**

పట్టణంలోని ఆజాద్ రోడ్డు మార్గంలో శ్రీరామ భక్త భజన మండలి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధుల సోమేశ్వర్, కోల్లోజు సతీష్, వెల్దుర్తి రఘునాథ్, కాటారం భాస్కర్, దోంత లక్ష్మణ్, వంగరీ లక్ష్మీ నారాయణ, పూజారి భాస్కర్ పాల్గొన్నారు. పట్టణ శివారులోని మాస్‌కుంటలోని శ్రీ ఆంజనేయ స్వామి సహిత శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పూజారులు కృష్ణ, భాస్కర్ శర్మ, ఉదయ్, ఆలయ కమిటీ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, కోశాధికారి చింతరాజు, గడ్డం శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, మందడి ఉపేందర్‌రెడ్డి, కృష్ణ, చంద్రోఖర్, వెంకట్‌రెడ్డి, నరసింహ, ప్రవీణ్ పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** మండలంలోని పలు ఆలయాల్లో గురువారం హనుమాన్ జయంతిని నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డులోని శ్రీపాటిమీది భక్తాంజనేయస్వామి దేవాలయంలో హోమం నిర్వహించి హనుమాన్ శోభాయాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మార్కెట్ వైస్‌చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, బొబ్బిళ్ల మురళి పాల్గొన్నారు.

**గుండాల :** మండలంలోని మరిపడిగ, మాసాన్‌పల్లి, సుద్దాల గ్రామాల్లో ని ఆంజనేయ స్వామి ఆలయాల్లో గురువారంప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దుంపల శ్రీనివాస్, సుభాష్, సోమనారి, వెంకట్‌రెడ్డి, మహేష్, శేఖర్, సతీష్ పాల్గొన్నారు.

**ఆత్మకూరు(ఎం):** మండలంలోని రహీంఖాన్‌పేట స్టేజీ వద్ద హనుమాన్ జయంతిని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం శోభాయాత్రను నిర్వహించి అన్నప్రసాద వితరణ చేశారు.

**తుర్కపల్లి :** మండల కేంద్రంలో హనుమాన్ జయంతిని గురువారం వైభవంగా నిర్వహించారు. హనుమాన్ శోభాయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనువాస్, సంతోష్, కిరణ్, కాంత్రి, సందిప్‌చారి, రాజు, వేణు, నవిన్, శివ, జగదీష్ పాల్గొన్నారు.

**అడ్డగూడూరు :** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. గట్టుసింగారంలోని అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మురళి, అర్చకులు వల్లంభట్ల శ్రీనివాసలు, వెంకటాచార్యులు ,యుగేంద్రచారి పాల్గొన్నారు.

**బీబీనగర్ :** మండలంలోని మహాదేవ్‌పురం గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలోని హనుమాన్ ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వెంకటేశం, చైర్మన్ శివారెడ్డి, నాయకులు దండెం ప్రభాకర్, కృష్ణ పాల్గొన్నారు.

**వలిగొండ :** మండలంలోని వెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారుద. ఈ సందర్భంగా 108 కలశాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి కోదాడకు చెందిన సిరంగి వెంకటసాయి అమూల్య, శ్రీనివాస్ రావు స్వరూప రాణి లు రూ.1,51,116 విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్ బాబు, గుత్తా భారత్ రెడ్డి, అంబటి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**రాజాపేట :** మండల కేంద్రంతో పాటు రఘునాథపుం, బొందుగుల, సింగారం, రేణికుంట, బేగంపేట గ్రామాల్లో శ్రీరామ, ఆజంయనేయస్వామి దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను నిర్వహించారు. రఘునాథపురంలో హనుమాన్ శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు.

**రామన్నపేట :** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో హనుమాన్ జయంతోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. వెల్లంకిలో తాజా మాజీసర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో అర్చకులు నాగ సీతారామశాస్త్రి, పందిళ్ల విద్యాసాగరశర్మ, వనం వెంకటేశం భక్తులు కోట సుధాకర్, జెల్ల వెంకటేశం, తాళ్లపల్లి సత్తిరెడ్డి, తాటిపాముల జంగయ్య, వనం సత్తయ్య, తాటిపాముల శేఖర్ పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** పట్టణ కేంద్రంలో గురువారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మార్కండేశ్వరస్వామి దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హనుమాన్ పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు కటకం తుకారాం, బల్ల దుర్వాసులు, నోముల అశోక్, చిట్టిపోలు గోవర్ధన్ పాల్గొన్నారు. శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయంలో భక్తాంజనేయస్వామి భజనమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భజనమండలి అధ్యక్షుడు రవ్వ లక్ష్మయ్య, కృష్ణస్వామి, సత్యనారాయణ, దశరథ, కైలాసం, కడవేరు శేఖర్ పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పట్టణంలో గురువారం రాత్రి హనుమాన్ శ్రీరాముడు, శివాజీ మహారాజ్ విగ్రహాలతో బీజేపీ, విశ్వ హిందు పరిషత్, బజరంగ్ దళ్, వివిధ సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

**సంస్థాన్ నారాయణపురం:** మండల వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. రామాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.



తుర్కపల్లి : హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



భూదాన్‌పోచంపల్లి : మార్కండేశ్వరస్వామి దేవాలయంలో పారాయణం చేస్తున్న భక్తులు



భువనగిరి : ఆంజనేయ స్వామికి హారతి ఇస్తున్న మహిళా భక్తులు



యాదగిరిగుట్టలో ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

## గొర్రెల కాపరులు ఐక్యంగా ఉద్యమించాలి

**భువనగిరిటౌన్ :** సమస్యల పరిష్కారానికి గొర్రెల కాపరులు ఐక్యంగా ఉద్యమించా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ పిలుపునిచ్చారు. గురువారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశాన్ని దయ్యాల నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల కాపరులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ్మ,ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు,ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం,సహాయ కార్యదర్శి శ్రీశైలం పాల్గొన్నారు.

### కాల్వ పనులు పూర్తిచేయాలి

**ఆత్మకూరు(ఎం):** బునాదిగాని కాల్వ పనులు పూర్తిచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సీపీఐ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బునాదిగానికాల్వ పనులు అసంపూర్తిగా ఉండడంతో సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంబోజు రాములు అధ్యక్షత జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేషం, నాయకులు పాశికంటి లక్ష్మీనర్సయ్య, యాస బుచ్చిరెడ్డి, జల్ది రాములు, జక్క దయాకర్‌రెడ్డి, గుర్రం రాజమణి, సుల్తాన్ పురుషోత్తం, లింగారెడ్డి పాల్గొన్నారు.

### నీర్నెములలో డీఎల్‌పీఓ పర్యటన

**రామన్నపేట :** మండలంలోని నీర్నెముల గ్రామంలో గురువారం చౌటుప్పల్ డీఎల్‌పీఓ ప్రతాప్‌నాయక్ పర్యటించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ఆయనవెంట ఎంపీఓ రవూఫ్‌అలీ, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, మాజీ వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, మాజీసర్పంచ్ బోయిని ఆనంద్ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య దిష్టిబొమ్మ దహనం



బీర్ల అయిలయ్య దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



బీఆర్‌ఎస్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

**యాదగిరిగుట్ట:** బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ బీర్ల అయిలయ్య అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ బీర్ల అయిలయ్య దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు బీఆర్‌ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం ఆ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి మాట్లాడుతూ కేటీఆర్‌కు బీర్ల అయిలయ్య వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు బీఆర్‌ఎస్ నాయకులను అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి మారెడ్డి కొండల్ రెడ్డి, నాయకులు మిట్ట వెంకటయ్య, గుండ్లపల్లి వెంకటేష్ గౌడ్, కసావు శ్రీనివాస్‌గౌడ్, ఆవుల సాయి యాదవ్, మహేందర్ కురుమ, ముఖ్యర్ల సతీశ్ యాదవ్, శ్రీదర్, సయ్యద్ బాబా, కాంటేకార్ పవన్, అరే మల్లేశ్, ముగిలిపాక రమేశ్, గడ్డం దేవేందర్, గునగంటి బాబురావుగౌడ్, శారాజీ రాజేశ్, మల్లేశ్, చిత్తర్ల బాలయ్య, శిఖ శ్రీనివాస్, నర్సింహ, స్వామి, చంద్రం, భాస్కర్ పాల్గొన్నారు.

### భాగ్యరెడ్డి వర్మకు ఘన నివాళి

**భువనగిరి టౌన్ :** భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ జయంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ రామలింగం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్

### ధర్నాను జయప్రదం చేయాలి

**చౌటుప్పల్ :** ఉపాధిహామీ పథ కంలో పనిచేస్తున్న కూలీల సమస్యల పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నాకు సంబంధించిన కరపత్రాలను గురువారం పట్టణ కేంద్రంలోని రంగారెడ్డి స్మారక భవనంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గంగదేవి సైదులు, గుంటోజు శ్రీనివాసచారి, పాష పాల్గొన్నారు.

**బీబీనగర్ :** వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30న నిర్వహించ తలపెట్టిన కలెక్టరేట్ ఎదుట ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ , గాడి శ్రీనివాస్, సునిత, సత్యలక్ష్మి, లావణ్య, నరసింహ పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణే లక్ష్యం

- పెట్రోలింగ్‌కు అదనపు క్రైం బీట్‌లు
- రైల్వే, బస్‌స్టేషన్‌ల వద్ద ప్రత్యేక నిఘా
- పీఎస్ వలంటరీ వాట్సాప్ గ్రూప్‌లో సమాచారం
- ఆలేరు ఠాణా సీఐ కొండల్‌రావు



**ఆలేరు:** రాచకొండ కమిషనరేట్‌కు సరిహద్దులోని ఆలేరు ఠాణా పరిధిలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణపై సీపీ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు పోలీసులు ప్రత్యేక దృష్టిసారించారు. సాంకేతిక పరిజ్ఞానంతో కేసుల పరిశోధనలో మెరుగైన ఫలితాల సాధించాలనే లక్ష్యాన్ని అధికారులు నిర్దేశించుకున్నారు. ఆలేరు పోలీసు స్టేషన్ స్థాయి పెరిగిన నేపథ్యంలో తొలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కొండల్ రావుతో 'సాక్షి' పత్యేక ఇంటర్వ్యూ.

**సాక్షి:** ఇటీవల చోరీలు పెరుగుతున్నా యి. నియంత్రణ చర్యలు తీసుకుంటున్నారా?

**సీఐ:** ప్రస్తుతం ఆరుగురు కానిస్టేబుళ్లతో క్రైం బీట్‌లు ఉన్నాయి. రాత్రి వేళ పెట్రోలింగ్‌ను మరింత పటిష్టం చేయడం. చోరీలను అరికట్టేందుకు క్రైం బీట్‌లను అదనంగా పెంచుతాం.

**సాక్షి:** ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నారా?

**సీఐ:** రైల్వే,బస్‌స్టేషన్‌ల వద్ద నిఘా పెంచనున్నాం. అనుమానితులను గుర్తించేందుకు ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాల వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాం.

**సాక్షి:** చోరీల విషయంలో ప్రజలను ఎలా అప్రమత్తం చేస్తున్నారు?

**సీఐ:** ఆలేరు పీఎస్ వలంటీర్ వాట్సాప్ గ్రూప్ ద్వారా గ్రామాల్లో కొత్త వ్యక్తులు కనిపించినా,ఏదైన సంఘటన జరిగితే వెంటనే వాట్సాప్ గ్రూప్ ద్వారా వలంటీర్లు పోలీసులకు సమాచారం ఇవ్వడం. లేదా పోలీసులకు తెలిసిన సమాచారాన్ని గ్రూప్ ద్వారా వలంటర్లకు తెలియజేసి అప్రమత్తం చేస్తున్నాం. తద్వారా ఒక గ్రామంలో చోరీ జరిగితే వెంటనే పక్క గ్రామ ప్రజలు అప్రమత్తం కావడానికి, దొంగలను పట్టుకునేందుకు ఈవ్యవస్థ దోహదపడుతుంది.

**సాక్షి:** పేకాట, క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారాలు కొనసాగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి?

**సీఐ:** పేకాట, ఆన్‌లైన్ తదితర బెట్టింగ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం. పేకాట ఆడితే ఎవరైనా సరే కేసులు నమోదు చేస్తాం. ఈ విషయంలో విమర్శల్లో వాస్తవం లేదు.

**సాక్షి:** ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

**సీఐ:** రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా ఇసుకను వాగుల నుంచి తరలిస్తే కేసు నమోదు చేస్తాం. తహసీల్దార్ అనుమతి ప్రకారం, ఇచ్చిన సమయంలోపే ఇసుక తరలించుకోవాలి. ఒకటి కంటే ఎక్కువ సార్లు ఇసుక అక్రమ రవాణా కేసులో ఉంటే సదరు వాహనాన్ని సీజ్ చేస్తాం. తహసీల్దార్ ఎదుట యజమానిని బైండోవర్ చేస్తాం. రూ.25వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. నంబర్ ప్లేట్ లేకున్నా సీజ్ చేస్తాం

**సాక్షి:** రాత్రి 10గంటలు దాటినా మద్యం షాపులు కొనసాగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి?

**సీఐ:** రాత్రి 10గంటల తరువాత వైన్స్‌లు మూసివేయాలి. బార్‌అండ్‌రెస్టారెంట్‌లకు రాత్రి 11గంటల వరకు మినహాయింపు ఉంటుంది. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు.

**సాక్షి:** రాత్రి వేళల్లో తిరిగే ఆకతాయిలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

**సీఐ:** రాత్రివేళ కాలనీలు, మైదానాలు, రోడ్ల పక్కన అనవసరంగా తిరిగే ఆకతాయిలపై కేసులు నమోదు చేస్తాం. క్రీడా మైదానాల వద్ద ,బహిరంగ ప్రదేశాల ఆవరణలో మద్యం తాగితే కఠినమైన చర్యలు తీసుకుంటాం.